నేటి దిక్సూచి
www.netidiksuchi.com
తెలుగు దినపత్రిక
TGTEL/25/A3190
తెలంగాణ జిల్లాలు



## రాహుల్ గాంధీ తీరుపై భగ్గుమన్న బీజేపీ..

## తుర్కయంజాల్‌లో దిష్టిబొమ్మ దహనం



తుర్కయంజాల్, జూలై 24 ( దిక్సూచి ):ఢిల్లీలోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఆందోళనకు వ్యతిరేకంగా తు-ర్కయంజాల్‌లో బీజేపీ శ్రేణులు కదం తొక్కాయి. జీహెచ్ఎంసీ 53, 56 డివిజన్ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి నేతృత్వంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బచ్చిగళ్ల రమేష్ మాట్లాడుతూ.. దేశ ప్రధాని గౌరవానికి భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీకి ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.
అనంతరం ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న తరుణంలో, విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసేలా ఇలాంటి రాజకీయ నాటకాలు ఆడటం రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. మోదీని కించపరచడం అంటే దేశ ప్రజల మనోభావాలతో ఆడుకోవడమేనని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు ఇలాంటి చౌకబారు రాజకీయాలకు పాల్పడితే దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ కార్యకర్తలు ప్రజాస్వామ్య బద్ధంగానే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.
ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండ్రు పురుషోత్తం, నోముల కార్తీక్ గౌడ్, కొంతం బాల్‌రెడ్డి, మల్లెల ప్రేమ్, నందగిరి సురేష్, గుండ కృష్ణ, నాయిని సంజీవరెడ్డి, మడుగుల బాలకృష్ణ, కంచనాని దాసు, సురేష్ సాగర్, రమేష్, అజయ్ గౌడ్ తదితరులతో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఘటనకు నిరసనగా తుర్కయంజాల్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

తుర్కయంజాల్, జూలై 24 (నేటి ప్రభాత సూర్య : ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనకు వ్యతిరేకంగా తుర్కయంజాల్‌లో భారతీయ జనతా పార్టీ న జీహెచ్ఎంసీ 53, 56 డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బచ్చిగళ్ల రమేష్ పాల్గొని మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి గౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు.ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ, నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో విద్యార్థుల దృష్టి మరల్చేలా రాజకీయ నిరసనలు చేపట్టడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి గౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించడం దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని పేర్కొన్నారు. ఇటువంటి రాజకీయ వైఖరికి దేశవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.కార్యక్రమంలో కొండ్రు పురుషోత్తం, నోముల కార్తీక్ గౌడ్, కొంతం బాల్‌రెడ్డి, మల్లెల ప్రేమ్, నందగిరి సురేష్, గుండ కృష్ణ, నాయిని సంజీవరెడ్డి, మడుగుల బాలకృష్ణ, కంచనాని దాసు, సురేష్ సాగర్, రమేష్, అజయ్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# హంగులు లేకుండా వినూత్నంగా మల్ రెడ్డి అభిషేక్ జన్మదిన వేడుకలు

### ఉద్యోగాలు, ఆరోగ్యం, రక్షణపై అవగాహన కల్పించిన నిపుణులు

ఇబ్రహీంపట్నం/ జూలై 24 ( దిక్సూచి ):
యువతలో చైతన్యం నింపుతూ, వారి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే లక్ష్యంతో నిర్వహించిన 'మల్ రెడ్డి కనెక్ట్స్-2026' యువచైతన్య వేదిక కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. గురువారం బొంగ్లూర్ క్రాస్ రోడ్డులోని ప్రమిదా గార్డెన్స్‌లో జరిగిన ఈ సదస్సుకు నియోజకవర్గంలోని పలు కళాశాలల విద్యార్థులు, యువతీయువకులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. పుట్టినరోజు అనగానే సాధారణంగా ఉండే ఆర్భాటాలు, వేడుకలకు దూరంగా యువశక్తిని జాగృతం చేసేలా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తన జన్మదినాన్ని యువత సాధికారతకు అంకితమిచ్చారు.ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర, తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సీఈవో నితిన్ కుమార్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీసీపీ నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల ఏసీపీలు, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వంశీమోహన్ తదితరులు పాల్గొని యువతకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర మాట్లాడుతూ, ఉన్నత విలువలతో జీవితంలో స్థిరపడేందుకు అనుసరించాల్సిన మార్గాలను వివరించారు. టాస్క్ సీఈవో నితిన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యాభ్యాసం పూర్తయ్యాక సమయాన్ని వృథా చేయకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జన్మదినం వేళ ఆర్భాటాలకు పోకుండా య-ువత బాగు కోసం ఇలాంటి కార్యక్రమాన్ని తలపెట్టిన అభిషేక్ రెడ్డిని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.సమాజంలో పెరిగిపోతున్న డ్రగ్స్ సంస్కృతి, రోడ్డు ప్రమాదాల పట్ల పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. తాత్కాలిక ఆనందాల కోసం డ్రగ్స్ బారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని డీసీపీ నారాయణరెడ్డి హెచ్చరించారు. నిర్లక్ష్యపు వాహన చోదకత్వం వల్ల కుటుంబాలు ఎదుర్కొనే నష్టాలను ఏసీపీలు కళ్లకు కట్టారు. మనం వాహనాలపై చూపే శ్రద్ధలో కొంత భాగమైనా సొంత ఆరోగ్యంపై చూపాలని, శారీరక, మానసిక దృఢత్వం చాలా అవసరమని డాక్టర్ వంశీమోహన్ స్పష్టం చేశారు.
అనంతరం శ్రీశ్రీ కవిత్వంతో ప్రసంగాన్ని ప్రారంభించిన య-ువనేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి.. సమాజంలో మార్పు ఒక్క అడుగుతోనే మొదలవుతుందని, యువత ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత పురోగతికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఇటీవల తన అనుచరుడి హఠాన్మరణాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని కోరారు.
శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా యువత సంక్షేమానికి ఇలాంటి వేదికలు నిర్వహించడం అభినందనీయమని, రాబోయే రోజుల్లోనూ ఈ తరహా కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఇబ్రహీంపట్నం



పెద్దచెరువు పునరుజ్జీవంపై ప్రదర్శించిన వీడియో ఆకట్టుకుంది. అనంతరం మల్ రెడ్డి అభిషేక్ రెడ్డికి విద్యార్థులు, యువకులు, పార్టీ నాయకులు పెద్దఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



